## మహిళలు స్త్రీ నిధి రుణాలను వినియోగించుకోవాలి

### స్త్రీ నిధి జిల్లా రీజనల్ మేనేజర్ రాందాస్

### స్త్రీ నిధి సురక్ష లోన్ బీమా నామినికి చెల్లింపు




వేల్పూర్ బతుకమ్మ :మహిళలు స్త్రీనిధి రుణాలను వినియోగించుకొని జీవనోపాధి కార్యక్రమాలు నిర్వహించుకోవాలని స్త్రీ నిధి జిల్లా రీజనల్ మేనేజర్ రాందాస్ అన్నారు. స్త్రీ నిధి రుణం చెల్లిస్తున్న సభ్యురాలు మరణించడంతో ఆమె పేరు మీద ఉన్న రుణాన్ని ప్రభుత్వం చెల్లించడంతో సభ్యురాలు కట్టిన లోన్ డబ్బులను నామినికి అందజేయడానికి మేనేజర్ మండలానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేల్పూర్ లోని శివదర్శని గ్రామ సంఘం పరిధిలోని మక్కా మదీనా సంఘ సభ్యురాలైన రిహానా బేగం కూరగాయల వ్యాపార నిమిత్తం 75 వేల రూపాయలు స్త్రీ నిధి ద్వారా లోన్ తీసుకుని రెగ్యూలర్ గా వాయిదాలు చెల్లించింది. ఈ క్రమంలో సభ్యురాలు మరణించడంతో ఆమె పేరు మీద ఉన్న లోన్ మాఫీ అయిందని, ఆమె కట్టిన లోన్ డబ్బులను ఆమె నామిని అయిన ఆమె కొడుకు కి రూ.39987 అందజేశామని ఆయన తెలిపారు. అలాగే మహిళా సంఘాల సభ్యులు స్త్రీ నిధి రుణాలు సక్రమంగా వినియోగించుకొని ప్రతి నెల వాయిదా ప్రకారం క్రమం తప్పకుండా చెల్లించాలని, ఈ చెల్లింపులకు డిజిటల్ ట్రాన్సాక్షన్ ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిసి వెన్న మురళి, స్త్రీ నిధి అసిస్టెంట్ మేనేజర్ లు రేణుక, సరస్వతి, గ్రామ సంఘం అధ్యక్షురాలు ఇందిరపు చాందిని, వివో ఏ లు అన్నపూర్ణ, లావణ్య, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## పెద్ద మల్లారెడ్డి గ్రామ బీజేపీ అధ్యక్షుడి ఎన్నిక




భిక్కనూరు, బతుకమ్మ :మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో భారతీయ జనతా పార్టీ గ్రామ అధ్యక్షుడిగా మెట్టు స్వామి, ప్రధాన కార్యదర్శిగా బండమీది రాజును మండల పార్టీ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు నూతనంగా ఎన్నికైన వారిని అభినందించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శులు అత్తిలి తిరుమలేష్, పొన్నాల రంజిత్, మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, జిల్లా నాయకులు యాదగిరి గౌడ్, వల్లకొండ రవీందర్ రెడ్డి, పిట్ల రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తడపాకల్ దత్త సాయిబాబా మందిరంలో పంచమ వార్షికోత్సవం



ఏర్గట్ల, బతుకమ్మ :మండలంలోని తడపాకల్ గోదావరి నది తీరాన గల దత్త సాయి బాబా మందిరము పంచమ వార్షికోత్సవం సందర్భంగా శుక్ర, శని, ఆది వారాలలో మూడు రోజులపాటు “విజ్ఞాన మహాసభ’లను నిర్వహిస్తున్నట్లు ఆశ్రమాలయ వ్యవస్థాపకులు నిర్గుణ తత్వ మహారాజ్, ఆధ్యాత్మిక ధర్మ ప్రచారకులు, ప్రముఖ వ్యాఖ్యాత కంకణాల రాజేశ్వర్, మకరంద సమా జ సేవా సంస్థ భక్త బృందం మంగళవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నిర్గుణ తత్వ మహారాజ్ మంగళవారం రోజున మీడియాతో మాట్లా డుతూ మూడు రోజుల పాటు సుప్రభాతం, గీతా పారాయణం, ఉద యం, సాయంత్రం రెండు పూటలా మహాత్ముల ఆధ్యాత్మిక ప్రవచనాలు, సామూహిక ఆధ్యాత్మిక భజన కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. కాబట్టి ఈ సువర్ణ అవకాశాన్ని ఇందూరు జిల్లా ప్రజలు, ఏర్గట్ల మండల ప్రజలు సద్వినియోగ పరచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ బృహత్తరమైన కార్యక్రమంలో జిల్లాలోని ఆశ్రమాలయ వ్యవస్థాపకులు, స్వాములు, ధార్మికులు, భక్తులు, వైదికులు, జిల్లాలోని ఆసక్తిగల ప్రజలు పాల్గొని సాయినాథుని కృపకు పాత్రులై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని నిర్గుణ తత్వ మహారాజ్ కోరారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై బీజేపీ నిరసన

భీమ్ గల్, బతుకమ్మ :అధికార కాంగ్రెస్ పార్టీ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై మండల బీజేపీ శాఖ మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టింది. కానిస్టెన్సీ బీజేపీ పార్టీ ఇంచార్జ్ డాక్టర్. ఏలేటి మల్లికార్జున్ రెడ్డి ఆదేశానుసారం మండల పార్టీ ప్రెసిడెంట్ అరే రవిందర్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు తహసీల్దార్ ఆఫీస్ ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ షబ్బీర్ కు వినతి పత్రం అందజేసిన అనంతరం రవీందర్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందర మోసపూరితమైన ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి గద్దినెక్కిన తర్వాత ఏ ఒక్క గ్యారంటీనీ, హామీని కాంగ్రెస్ పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా కళ్ళు తెరుచుకొని వెంటనే పెంచుతానన్న అన్ని రకాల పెన్షన్లను పెంచి ఇవ్వాలని , అర్హులైన యువకులకు నిరుద్యోగ భృతి కల్పించాలని,రైతు భరోసాను వెంటనే విడుదల చేయాలని, రెండు లక్షల రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేయాలని, చదువుకుంటున్న విద్యార్థినిలకు ఇస్తానన్న స్కూటీలు ఇవ్వాలని, కల్యాణలక్ష్మి పథకంలో ఇస్తానన్న తులం బంగారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుప్కల్ గ్రామ సర్పంచ్ నర్సింగరావు, పురానిపేట ఉప సర్పంచ్ తోట హరికృష్ణ, కిసాన్ మోర్చా అధ్యక్షులు తోట గంగాధర్, మండల ప్రధాన కార్యదర్శి బిర్రు రామకృష్ణ,ఉపాధ్యక్షులు ఈర్ల మహేందర్,కార్యదర్శి రజనీకాంత్,బీజేవైఎం మండల అధ్యక్షులు శెట్టి ప్రేమ్చంద్,సీనియర్ నాయకులు కొట్టాల అశోక్, ధర్పల్లి మహిపాల్,దినేష్,హరిప్రసాద్,తోట రమేష్, చెప్పాల సునీల్,సుదర్శన్,హర్షవర్ధన్, నవీన్, భాగ్యరాజ్, ఆదిత్య బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..




# ఏర్గట్ల తహసీల్దార్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

ఏర్గట్ల, బతుకమ్మ :మండల కేంద్రం లో గల మసీద్ లో ఏర్గట్ల మండల తహసిలార్ మల్లయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ ఇఫ్తార్ విందుకు ముస్లిం సోదరులు హాజరై ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం దువాలో పాల్గొని, ఉపవాస విరమణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఏర్గట్ల ఎస్సై పడాల రాజేశ్వర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శివన్నోళ్ళ శివకుమార్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేండ్ల రమేష్, కాంగ్రెస్ మండల రైతు విభాగం అధ్యక్షుడు ముస్కు



మోహన్ రెడ్డి, తోర్తి సర్పంచ్ కౌడ భూమన్న, ఏర్గట్ల ఉపసర్పంచ్ సున్నపు లక్ష్మి శ్రీనివాస్, ఉపసర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు దోశీచంద ఆశిరెడ్డి హన్మంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రెండ్ల రాజరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ అధ్యక్షుడు మునీర్, మన్నన్, రషీద్, జూంగిల గణేష్, మేకల సాయన్న, భూమన్న, బొర్రన్న, షేక్ కరీం, కైలాష్, డి సాయి, మండలం లోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మండల పరిధిలోని గ్రామ ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

### నర్సపూర్‌లో ఎన్నరీజీఎస్

## సీ సీ రోడ్డు పనులు ప్రారంభం




కమ్మర్ పల్లి, బతుకమ్మ :మండలంలోని నర్సపూర్ గ్రామంలో మంగళవారం ఎన్నారీజీ ఎస్ నిధులతో నిర్మిస్తున్న సీ సీ రోడ్లను మంగళవారం ప్రారంభించారు. గ్రామానికి మంజూరైనా రూ. 10 లక్షల సీ సీ రోడ్డు నిర్మాణం పనులకు కమ్మర్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ మండల్ ప్రెసిడెంట్ సుంకేట రవిలు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నిధులు, సీ సీ రోడ్ల మంజూరుకు కృషి చేసిన కానిస్టెన్సీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సునీల్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజీవ్, సర్పంచ్ సంధ్యరాజశేఖర్,ఉప సర్పంచ్ రాజ్ కుమార్, మండల శేఖర్, ఎర్ర గంగాధర్, సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 25 లోపు రైతు భరోసాకి దరఖాస్తు చేసుకోవాలి

### ఏఈఓ ప్రకాష్ గౌడ్

ఇందల్ వాయి, బతుకమ్మ :నూతనంగా రైతు భరోసా కు దరఖాస్తు చేసుకునే రైతులు ఈ నెల 25 లోపు దరఖాస్తు చేసుకోవాలని ఏఈఓ ప్రకాష్ గౌడ్ సూచించారు. నిర్ణీత సమయంలోపే రైతు భరోసా దరఖాస్తు అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. సెలవు దినాలలో అధికారులు అందుబాటులో ఉండరని, రేపటి నుండి 25 వరకు పని వేళల సమయంలో అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. రైతు భరోసా దరఖాస్తు కు కావలసిన పత్రాలు రైతు భరోసా ఫారం, పట్టాదారు పాసుబుక్కు కాపీ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంకు ఖాతా మొదటి పేజీ జిరాక్స్, మొబైల్ నెంబర్ లతో రైతు వేదికలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.



# కులం పేరుతో దూశించి, హత్యా యత్నం చేసిన ఒకరికి జైలు శిక్షలు

కామారెడ్డి, బతుకమ్మ :కామారెడ్డి జిల్లా కేంద్రంలోని న్యూ ఇందిర నగర్ నివాసుడైన షేక్ దాహుద్ కు హత్యాయత్నం, దళితుణ్ణి కులం పేరుతో దూశించిన నేరాలలో పది, మూడు సంవత్సరాల చొప్పున జైలు శిక్షలు విధిస్తూ నిజామాబాద్ షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల పై అత్యాచారాల విచారణ న్యాయస్థానం స్పెషల్ జడ్జి తూము కుంట శ్రీనివాస్ మంగళవారం తీర్పు చెప్పారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ దయాకర్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం కామారెడ్డి జిల్లా కేంద్రం మున్సిపల్ శానిటేషన్ విభాగంలో పబ్లిక్ హెల్త్ వర్కర్ గా పనిచేస్తున్న సర్కిల్ చంద్రశేఖర్, షేక్ దాహుద్ వ్యక్తిగత పరిచయస్థులు. 8 ఫిబ్రవరి, 2021 న మద్యం తాగుదామని చంద్రశేఖర్ ను బలవంతంగా నాక్ సెంటర్ అజంపురకు దాహుద్ తీసుకువెళ్ళాడు. అక్కడ మద్యం కోసం డబ్బులు డిమాండ్ చేయడంతో తన దగర డబ్బులు లేవని చంద్రశేఖర్ తెలిపిన అతను వినలేదు. శేఖర్ ను కులం పేరుతో బహిరంగ ప్రదేశంలో దూశించి అవమానించాడు. అంతకే ఊరుకోక శేఖర్ పై రాళ్ళతో కొట్టి తీవ్రంగా గాయలపాలు చేసి హత్యాయత్నం చేశాడు. సదరు నేర అభియోగాలు స్పెషల్ కోర్టు నేర న్యాయ విచారణలో రుజువు అయినట్లు న్యాయమూర్తి శ్రీనివాస్ నిర్ధారించారు. భారత శిక్షాస్మృతి సెక్షన్ 307 హత్యాయత్మం నేరానికి గాను పది సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రెండు వేల రూపాయల జరిమానా విధించారు. జరిమానా చెల్లించని యెడల అదనంగా రెండు నెలల జైలుశిక్ష అనుభవించాలని పేర్కొన్నారు. షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల పై అత్యాచారాల చట్టంలోని మూడు సెక్షన్స్ లలో మూడు సంవత్సరాల చొప్పున కఠిన జైలు శిక్షలు విధించారు. వేయి రూపాయల చొప్పున మూడు వేలు జరిమానా చెల్లించాలని జడ్జి శ్రీనివాస్ తమ తీర్పులో పేర్కొన్నారు. శిక్షలన్ని ఏకకాలంలో అనుభవించాలని పేర్కొన్నారు. ప్రాసిక్యూషన్ నిర్వహణలో స్పెషల్ పీపి దయాకర్ గౌడ్ కు సహాయకారిగా పోలీస్ లైజన్ అధికారి రాజేశ్వర్ ఉన్నారు. కోర్టు కన్విక్షన్ వారంట్ స్వీకరించిన పోలీసులు ముద్దాయి షేక్ దాహుద్ ను నిజామాబాద్ కేంద్ర కారాగారానికి తరలించారు.

